RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 288 పేజీలు - 08 బుధవారం 10 సెప్టెంబర్ 2025

## కెటీఆర్‌కు హైకోర్టులో ఊరట



### నల్లగొండలో నమోదైన కేసుల కొట్టివేత


**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్9:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. నల్గొండలో వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన మూడు కేసులను కొట్టివేసింది హైకోర్టు. గతేడాది జరిగిన పదోతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల మేరకు మూడు పోలీస్ స్టేషన్‌లలో కేటీఆర్‌పై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ తమ పేర్లను ఎలా చెబుతారని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌పై కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ– అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ–లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి మిగతా2లో...



# భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్..

## కూటమి అభ్యర్థిపై గెలుపు

- 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు.సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. ఆయన 1957 అక్టోబర్ 20న తమిళనాడు తిరుప్పూర్‌లో సీకే పొన్నుసామి, కే జానకి దంపతులకు జన్మించారు. తూత్తుకుడిలోని వీఓ చిదంబరం కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ అందుకున్నారు. 1974లో ఆయన జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికయ్యారు. 1980లో బీజేపీలో చేరారు. అటల్ బిహారీ వాజ్‌పేయికి సన్నిహితుడు. ప్రస్తుతం ఆయన తమిళనాడు గవర్నర్‌గా కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన జూలై 31, 2024 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు. అంతకుముందు ఫిబ్రవరి 2023 నుంచి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా సేవలందించారు.తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేయడంతో మిగతా2లో...



## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

### అక్రమ నిర్మాణంపై జిహెచ్‌ఎంసి నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్9:** ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు మిగతా2లో...

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

### తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** భారీ వర్షాలు, వరదల తో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు,గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో మిగతా2లో...

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు




# నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

- దేశ అధ్యక్షుడు,ప్రధానులతో సహా మంత్రుల రాజీనామా
- కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు



**తొలి అక్షరం/ఖాట్మండ్,సెప్టెంబర్ 09:** నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు–, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో మిగతా2లో...

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్9:** గ్రూప్–1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి మిగతా2లో...



## కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

### అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్9:** కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధ వారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ మిగతా2లో...

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి




### హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

### నిరుద్యోగులకు న్యాయం చేయాలి

### హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్9:** టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్–1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా మిగతా2లో...

## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి



## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్..

(మొదటి పేజీ తరువాయి)

ఆమె స్థానంలో తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఆర్‌ఎస్‌ఎస్‌లో పని చేశారు. బీజేపీ నుంచి 1998 లో కోయంబత్తూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుపొందారు. ఆయన తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా . 2004 సార్వత్రిక ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన కే సుబ్బారాయన్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. ఇటీవల జగ్‌దీప్ ధన్‌ఖర్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో బీజేపీ ఆయనను ఎన్డీయే అభ్యర్థిగా ప్రకటించింది.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

● ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ.. జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు- చెప్పారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలోవినియోగిం చడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్‌ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు-డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

## నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆగ్రహా నికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమి కూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియా లపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు.భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాడ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఒలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగా, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరనలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

## రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ

- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ అభినందనలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడీ సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొన సాగాలని - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజా స్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్ప డుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడు తారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాధారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

## కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90శాతం పూర్తి చేశాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో మీడియా సమావేశం
- పాల్గొన్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు
- హాజరైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 09:** మాజీ మంత్రి జడ్చెర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి క్రీ.శే.శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.అనంతరం మాజీ మంత్రి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90శాతం పూర్తి అయ్యాయని,మిగతా 10% పనులకు కూడా భూసేకరణ చేశామని.ఆ 10% పనులను పూర్తి చేస్తే కేసీఆర్ గారికి పేరు వస్తుందని,కేసీఆర్ పేరును ప్రజలు మర్చిపోకుండా గుండెల్లో పెట్టుకుంటారనే దురాలోచనతో రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును పడావు పెట్టాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాక్యాణించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి రాజేందర్ రెడ్డి,రావుల చంద్రశేఖర్ రెడ్డి మరియు బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భూషి లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల భూషి లక్ష్మమ్మ అకాల మరణం చెందడం జరిగింది. కావున వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు(కొప్పుల హరిదీప్ రెడ్డి)సహకారంతో వారి కుటుంబానికి.(5000/-) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కావటి స్వామి యాదవ్, ఎర్ర లింగారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు, ఎడ్ల యాదిరెడ్డి, ఎడ్ల మల్లెపువ్వు రెడ్డి, ఇంజమూరి బిక్షపతి, మల్లెపల్లి శంకర్, ఎడ్లకాడి కాశి,దుర్గం ఐలుమల్లు, ఎడ్ల కృష్ణారెడ్డి, బోయిని ఉపేందర్, భూషి మహేష్, భూషి శివ కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని మతోన్మాదులు వక్రీకరణ

- సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**తెలంగాణ సాయుధ పోరాటంలో కుల మతాలకతీతంగా ప్రజలు నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేశారని సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం నాడు తెలంగాణ సాయుధ పోరాటం విజయాలు, వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై జరుగుతున్న సదస్సుకు ఆలేరు నుండి బయలుదేరే ముందు మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని బీజేపీ ఆర్ఎస్ఎస్ లు హిందూ ముస్లిం పంచాయతీగా చూపెట్టి సమాజాన్ని తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలను యువత మీడియా మేధావులు వాస్తవాల ఆధారంగా ప్రజలకు తెలుపాలన్నారు. నైజాం నవాబు సైన్యానికి ఎదురొడ్డి ఆలేరులో రైల్వే గేటు వద్ద కొలనుపాక రోడ్లో సిపిఐ ఎం పార్టీ కార్యాలయం ఉన్న ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1948 సంవత్సరంలో ప్రజా ప్రదర్శన నిజాం నిరంకుశాన్ని వ్యతిరేకిస్తూ వస్తుంటే నైజాం సైన్యం అక్కడికి చేరుకొని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఆ సంఘటనలో పూసలోజు వీరయ్య,రోడ్ల పుల్లయ్య, ఎలగందుల లక్ష్మీనారాయణ,బిర్రు నారాయణ,చిన్నం సాయిలు లాంటి కమ్యూనిస్టు కార్యకర్తలు కాల్పుల్లో మరణించారు.మాజీ ఎమ్మెల్యే ఏసి రెడ్డి నరసింహారెడ్డి తొడ నుండి తూటా దూసుకెళ్లింది నిజాలు ఇలా ఉంటే బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తూ చరిత్ర వక్రీకరించాలని చూడడం సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్,గనగాని మల్లేష్,వడ్డేమాన్ బాలరాజ్,కాసు నరేష్,ఘనగాని రాజు,బర్ల సిద్ధులు,వడ్డేమని విప్లవ్,కూరెళ్ళ రవి,ఎర్ర రాజు,ఎండి అమిర్,చెక్క పరశురాములు,మద్దెల నాగరాజు,సన్నీ సదస్సుకు తరలి వెళ్లారు.


# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 09:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నేడు మంగళవారం నా షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలంగాణ భాషా దినోత్సవా'న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు సమావేశమై, తమ ప్రసంగాల ద్వారా కాళోజీ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు మాట్లాడుతూ కాళోజీ బాల్యం, విద్యాభ్యాసం జరిగిన తీరును వివరించారు. కాళోజీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరును వివరించారు. 'నా గొడవ'లోని కవితలను చదివి వినిపించారు.'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక' అని కాళోజీ ప్రస్తావించిన అంశాన్ని ఉటంకించారు.మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు మొదలైన మహనీయులతో కాళోజీకి మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.కమల మాట్లాడుతూ జంతువులు, పక్షులు కూడా తమదైన శైలిలో మాట్లాడుకుంటాయని, భావం వ్యక్తీకరణకు భాష దోహదం చేస్తుందని తెలియజేశారు. విద్యార్థులు చక్కని తెలుగు భాషా నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యాన్ని వినిపించారు. తెలుగు అధ్యాపకులు డా.ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజాకవి వేమన తర్వాత ఆ కీర్తి గడించిన ప్రజాకవి కాళోజీ అని ప్రస్తావించారు. భాషలో ఉన్న వివిధ మాండలికాల సమాహారంగా తెలుగు భాషను అభివర్ణించారు. మరొక తెలుగు అధ్యాపకులు కె.కృష్ణవేణి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించగా, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు, అధ్యాపకులు జి.విజయ జ్యోతి, డి.దేవయ్య, డా.జయ కాగడ, డా.పి.సత్యనారాయణ, డా.నదీరా బేగం, డా.అనురాధ, యాదగిరి, అరుణ, సుష్మిత, నాగలింగం, సందీప్, మురళిలతో పాటు శివ శంకర్, రాధ, శిరీష, నరేశ్ మొదలైన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తృత్వ, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.


# శ్రీరామ నామమే తారకమంత్రం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**శ్రీరామ నామమే తారకమంత్రం శుక్ల యజుర్వేదానికి చెందిన అద్వయ తారకోపనిషత్తులో తారక మంత్రం మహత్తు గురించిన సంపూర్ణ వివరణ ఉంది.తొలుత ఈ మంత్రం శివుడు పార్వతికి ఉపదేశించినట్లు చెబుతారు.'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే'అన్నదే తారక మంత్రం.కుండలినీ శక్తికి'రా' అనే బీజాక్షరమే మూలాధారమని స్యావన స్మృతి వెల్లడిస్తోంది.'మ' అనే బీజాక్షరం సహస్రార చక్రాన్ని చైతన్యపరుస్తుంది."రామ"అనే నామాన్ని పలికినంతనే కుండలినీ శక్తి సర్పం ఆకారంలో పడగెత్తి కపాలాన్ని స్పృశించే ప్రయత్నం చేస్తుందని ఈ స్మృతి వివరిస్తోంది. యోగిగా మారే యోగ్యత కోసం మానవుడు సదా ఈ నామాన్ని స్మరిస్తూనే ఉండాలని పార్వతికి శివుడు చెప్పాడంటారు. ధరణిలోని మానవుడి ధన్యత కోసం రెండు మంత్రాలు అమేయమైనవని వసిష్ఠుడు దశరథుడితో అంటాడు.ఒకటి "ప్రణవం",మరోటి"రామ"శబ్దం! అందుకే వసిష్ఠుడు దశరథుడి పెద్ద కుమారుడికి'శ్రీరామ'అని నామకరణం చేశాడట.శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే.

# పీజీ ఎంట్రన్స్ - సిపిజెట్ ఫలితాల్లో జాగృతి విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు పీజీ ఎంట్రెన్స్ ఫలితాలలో కే మనీషా హ.టి నెం.51080280230 ఎం.కామ్ ఫలితాల్లో స్టేట్ 26 ర్యాంక్ మరియు నారముల సౌమ్య హ.టి. నెం: 62095770177 ఎం ఎస్సి కెమిస్ట్రీ విభాగంలో 197 ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ సింగనబోయిన మల్లేశం మరియు వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువా మరియు మెడల్స్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# ఫోటో ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఆత్మకూరు(ఎం) ఫోటోగ్రాఫర్లు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**ఫోటో ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఆత్మకూరు(ఎం)మండల ఫోటోగ్రాఫర్లు.ఈనెల19, 20,21 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్ పోకి సంబంధించిన పోస్టర్ ను ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డి, కోశాధికారి తునికి దశరథ, మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, ఆత్మకూరు(ఎం)మండల ఫోటోగ్రాఫర్లు గజరాజు కాశీనాథ్, ఉగ్గే నరేష్, వంగరి మహబుషి, రంగ పరశురాములు, చిత్తార్ల అనిల్, వేముల నవీన్ ,చెరుకు శివాజీ ,కోలా అఖిల్, కట్టెకోల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి మండల ప్రజలందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిజేసినారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జే రాములు నాయక్, సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి,ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్,పంచాయతీ కార్యదర్శులు రాఘవేందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జలసౌధలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:** హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంధమల్ల ప్రాజెక్టు పనులను ప్రారంభించి వేగవంతం చేయాలని సమీక్షా సమావేశంలో మాట్లాడారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బూర నర్సయ్య గౌడ్‌కి శుభాకాంక్షలు

### - బిజెపి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన భువనగిరి పార్లమెంటు మాజీ ఎంపీ డా " బూర నర్సయ్య గౌడ్ ని మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశంలు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మోత్కుర్ బిజెపి నేతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మండలానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొణతం నాగార్జున రెడ్డి, సోమయ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నందు తేదీ:10-09-2025 బుధవారం రోజున ఉదయం10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది అని ఈ పెర్కొన్న ప్రాంతాల్లోని ప్రజలు గమనించాలని విద్యుత్ శాఖ వారు కోరుతున్నారు. ప్రభావిత ప్రాంతాలు: సాయి కన్వెన్షన్, బాహారపేట, వైయస్సార్ గార్డెన్ (బ్యాక్ సైడ్), మెయిన్ రోడ్ (హైదరాబాద్ చౌరస్తా వరకు), సితార వైన్స్, జలీల్ పుర మరియు తాతానగర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు విద్యుత్ సరఫరా అంతరాయానికి సహకారాన్ని అందించాలనీ వినియోగదారులను కోరిన భువనగిరి విద్యుత్ శాఖ అధికారులు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి అజ్మీర సురేష్ నాయక్ సస్పెండ్ ఎత్తివేత!



తొలి అక్షరం/మహబూబాబాద్, బ్యూరో, సెప్టెంబర్. 09: మహబూబాబాద్: జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష నుంచి అజ్మీర సురేష్ నాయక్‌ని సస్పెండ్ ఎత్తివేసినట్టు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, టీపీవైసీ ఇంచార్జ్ జాతీయ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఫిబ్రవరి మాసంలో జారీ చేసిన షోకాజ్ నోటీసు కి సురేష్ నాయక్ ఇచ్చిన వివరణ సస్పెండ్ ను ఎత్తివేయడం జరిగిందని తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న స్కూల్ వ్యాన్ డ్రైవర్



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9: మహబూబాబాద్ పట్టణంలోని లండన్ కిడ్స్ స్కూల్ కి చెందిన స్కూల్ వ్యాన్ సోమవారం సాయంత్రం పిల్లలను దింపడానికి వేమనూరు వెళ్లి పిల్లలను దింపి వస్తున్న క్రమంలో రోడ్ పై ఒక బ్యాగ్ దొరకడం జరిగింది. వ్యాన్ డ్రైవర్ పొదిల ఆంజనేయులు ఆ బ్యాగ్ విప్పి చూడగా అందులో 52000/- రూ.లు ఉండడం జరిగింది. ఆ డ్రైవర్ ఆ బ్యాగ్ తీస్కొని పాఠశాల కరెస్పాడెంట్ బూర పూర్ణచందర్ కి తెలియజేయడం జరిగింది, మరుసటి రోజు ఆ గ్రామానికి పిల్లల్ని తీసుకొచ్చే క్రమంలో ఆ గ్రామస్థులకు బ్యాగ్ విషయం తెలియజేయడం జరిగింది. మంగళవారం సాయంత్రం వేమునూరు దగ్గరలో ఉన్న రాములు తండాకి చెందిన గుగులోత్ ప్రవీణ్ తనదే అని పాఠశాల కి ఫోన్ చేయడం జరిగింది, అతనిదే అని నిర్ధారించక పాఠశాల డైరెక్టర్ పూర్ణ చందర్, ప్రిన్సిపాల్ హిమ బిందు, డ్రైవర్ ఆంజనేయులు గుగులోత్ ప్రవీణ్ కి 52000/- అప్పజెప్పడం జరిగింది. అతడు పాఠశాల యాజమాన్యంకు, డ్రైవర్‌కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా కాళోజీ జయంతి!!

**- డిజిటల్ లేర్నింగ్ పై ఉపాధ్యాయులకు శిక్షణ**



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 9: రామన్నపేట గవర్నమెంట్ హైస్కూల్ లో మండలం లోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు డిజిటల్ లేర్నింగ్ పై ఇన్ సర్వీస్ ట్రైనింగ్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ. గవ్వ జ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ యాసలో తెలుగు భాష ఔన్నత్యానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని అతని జయంతిని తెలంగాణ భాషా దినోత్సంగా జరుపుకోవడమే ఆయనకు మనమిచ్చే గౌరవమని ఆయన ఆశయాలకనుగుణంగా అందరం ముందుకెళ్ళాలని కోరారు. కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు శేఖర్, స్వామి , శేషాచారిలు మాట్లాడుడూ , డిజిటల్ లర్నింగ్ పై శిక్షణను పొంది ఉపాధ్యాయులు పాఠశాలల్లో తదనుగుణంగా ఉపయోగించి విద్యారులలో సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలని కోరారు. రవి, శ్రీనివాసరావు హరికిషన్, అనిల్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ జయంతి



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9: ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కాళోజీ నారాయణరావు చిత్రాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడాయిగూడెం గ్రామంలో ఫీవర్ సర్వే క్యాంప్






తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వడాయిగూడం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేసి ఫీవర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో 25 మందికి ఆర్ టి డి కిట్స్(మలేరియా, డెంగ్యూ) ద్వారా పరీక్షలు నిర్వహించగా అన్ని నెగటివ్ రిజల్ట్ వచ్చాయి, కాగా ఇందులో 10 మందికి సాధారణ జ్వరాలు ఉండగా వారందరికీ ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి యామిని మాట్లాడుతూ ప్రజలందరు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం దోమలు రాకుండా పిచ్చికారి చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మురళీమోహన్,సి హెచ్ ఓ రమాదేవి,రేణుక,పూవనేశ్వరి, ఉమాదేవి ,గ్రామ కార్యదర్శి ఆమని మరియు ఆశలు పాల్గొన్నారు.

## టీజేయూ ఆధ్వర్యంలో నిర్వహించే మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**• టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో ,సెప్టెంబర్ 09: తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అనుబంధం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో తేదీ:11-09-2025 గురువారం ఉదయం 11-00గంటలకు హైదరాబాద్ లోని అమీర్ పేటలోని హోటల్ అదిత్య పార్క్ లో నిర్వహిస్తున్న మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లీగల్ అడ్వైజర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు విచ్చేస్తున్నారని కావున యాదాద్రి జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టలు హాజరై మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత

**గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రంలో ప్రతిగల్లిలో రోడ్డు నిర్మాణ పనులు: మంత్రి సీతక్క**



తొలి అక్షరం ,ములుగు సెప్టెంబర్ 09:గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిక్రూట్మెంట్ డ్రైవ్




తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 09: ఫార్మా ఇండస్ట్రీలో ట్రైని ఉద్యోగస్తుని గా పని చేయడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తేదీ 12/ 9/ 2025 నా ఉదయం 10 గంటలకు SSSV సొల్యూషన్స్ వారి చేత రిక్రూట్మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేయనైనది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల తెలియజే శారు. బీఎస్సీ డిగ్రీ కెమిస్ట్రీ తో పూర్తి చేసిన లేదా డిస్కంటిన్యూ చేసిన అభ్యర్థులు మరియు ఏదైనా డిప్లమా,ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థుల ఈ పోస్టులకు అర్హులు. అభ్యర్థుల ఉత్తీర్ణత సంవత్సరము 2021 నుండి 2025 వరకు ఉండవలెను. ఎంపికైన అభ్యర్థులు జడ్చర్ల లేదా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతంలో, ఫార్మా ఇండస్ట్రీలో ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ లో పనిచేయవలసి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు 13000 నుండి 16,000 వరకు స్టైపెండ్ చెల్లించబడును. ట్రైనీ గా తమ సర్వీస్ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులను ఉద్యోగం లోనికి తీసుకోబడును. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు తెలియజేశారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ కు విద్యార్థులు తగిన విధంగా రసాయన శాస్త్రం సబ్జెక్టులో సన్నద్ధులై వచ్చి ఎంపిక అవకాశాలను మెరుగుపరుచుకోవాలని రసాయన శాస్త్ర అధ్యాపకురాలు విజయ జ్యోతి తెలిపారు. దూర ప్రాంతమునకు వెళ్ళవలసిన అవసరం లేకుండా మనం ముంగిటకు వచ్చిన రిక్రూట్మెంట్ డ్రైవ్ ఇంటర్వ్యూలో పాల్గొనవలెనని మరియు దీనివలన ఇంటర్వ్యూలో పాల్గొనే విధానము తెలుస్తుందని కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ సత్యనారాయణ తెలియజేశారు వివరములకు 9441780 553 నెంబర్ కి సంప్రదించవలెను.

## కృష్ణవేణి పాఠశాలలో తెలంగాణ మాతృ భాష దినోత్సవ వేడుకలు






తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 09: షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీ నందు పాఠశాల ఆవరణలో నేడు శ్రీ కాళోజి నారాయణరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా మొదటగా కాలోజి నారాయణరావు గారి చిత్రపటాన్ని పూల మాలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనతో తెలుగుతనాన్ని చాటే విధంగా మరియు తెలుగు సంబంధించిన సామెతలు పొడుపు కథలతో చూపరూలను ఆనంద పరిచారు. ఇందులో భాగంగా అత్యదిక తెలుగు పద్యాలు వల్లెవేసిన విద్యార్థికి పాఠశాల తరుపున ప్రిన్సిపల్ గారు బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా తగువిధంగా సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాకవి "కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా సుపరిచితులు. అతను తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిం ది అని వివరించారు. కనీసం తమ రోజులో ఇంటి దగ్గర గడిపే సమయం లో నైనా తెలుగులో మాట్లాడుతూ తమ తమ రక్త సంబదీకులను తమ మాతృభాష ను వాడుతూ సంబోదించాలని కోరారు.

## అభివృద్ధి పనులే ఆయన పంతం.... ఒక్కొకటిగా సమస్యలు ఖతం

**24వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ**

**ఇంజమూరి గోపాల్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, పట్టణ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీవాసులు**



తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 09: షాద్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి ఆయన పంతంగా పట్టి ఒక్క సమస్యను నెరవేర్చుకుంటూ, పలు అభివృద్ధి పనులను నిరాటంకంగా పూర్తి చేస్తూ, సమస్యలు ఎన్నిటినో పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అభివృద్ధి పనుల్లో భాగంగా ఈరోజు ఎన్నో రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేస్తూ 24వ వార్డులో గల నెహ్రూ విగ్రహం వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో ఇదే వార్డులో అతిపెద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి గావించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తిరిగి మరొక పెద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఇంజమూరి గోపాల్, కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందిస్తున్న సహాయ సహకారాలు గురించి కాలనీవాసులు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటే మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి కూడా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అగునూరి బస్వం, మసూద్ అలీ ఖాన్, ముబారక్ ఖాన్, మాధవులు తో పాటు 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ రెటికల్ నందీశ్వర్, టాప్ సన్ వెంకటేష్, డిస్కో శ్రీనివాస్, మున్నా గౌడ్, జీవన్, పాండురంగ చారి, ఉస్మాన్, బాలకృష్ణయ్య, వెంకటయ్య, డిడ్డు, గోలెపు నరేందర్, శివ రాములు గౌడ్ లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో ఘనంగా జర్నలిస్ట్ విష్ణు జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున హాజరైన సీనియర్ జర్నలిస్టులు**

**రెడ్ బకెట్ కాన్ఫరెన్స్ హాల్లో విష్ణుకు శుభాకాంక్షల వెల్లువ**

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 09: షాద్ నగర్ యువ జర్నలిస్టు విష్ణు జన్మదిన వేడుకలు ఈరోజు సాయంత్రం ఘనంగా జరిగాయి. పట్టణంలోని రెడ్ బకెట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కే.పి, రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ సీనియర్ నేత ఐ న్యూస్ చెక్కల శ్రీశైలం, సీనియర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, జే రాఘవేందర్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, పూర్ణచందర్, స్టూడియో 18 శ్రీనివాస్, నవ తెలంగాణ నరసింహారెడ్డి, యువ నాయకులు మధు తదితరులు హాజరయ్యారు. కేక్ కట్ చేసిన అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు యువజన లిస్టు విష్ణును ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సీనియర్ జర్నలిస్టులు ఆశీర్వదించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రజలకు సమాచారం ఎల్లవేళలా అందిస్తూ జర్నలిస్టు మార్క్ ప్రదర్శించాలని ఆకాంక్షించారు.



# కామ్రేడ్ మావో స్ఫూర్తితో ఉద్యమిదాం

● సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు..



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు చైనా విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ మావో 49 వర్ధంతిని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో స్థానిక మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ కామ్రేడ్ మావో చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడానికి రష్యా తరహా విప్లవవాన్ని ఎంచుకున్న ఆ తర్వాత ఆ దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అధ్యయనం చేసి ముందుకు సాగాడు అన్నారు. గ్రామాలను విముక్తి చేసుకుంటూ చివరికి పట్టణాలను విముక్తి చేశాడని నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతంతో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందా ద్వారా 1949లో విప్లవాన్ని విజయవంతం చేసిన త్యాగధనుడు అన్నారు. విప్లవం విజయవంతం కోసం అనేక రచనలు చేసి కార్యకర్తలను కార్యోన్ముఖులుగా తయారు చేశాడు అన్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత సాంస్కృతికోద్యమం నడిపించిన విప్లవోద్యమ నాయకుడు అన్నారు. మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులో విప్లవాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు.ఆ వెలుగులో మరిన్ని ఉద్యమాలు నిర్మించి విప్లవాన్ని విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామ పాపయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ పర్వత కోటేష్, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు గుజ్జు కృష్ణవేణి, తెలబోయిన కృష్ణ,కుక్కమూడి యాకయ్య,సురేష్, లింగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తి పోరాట దిక్సూచి మావో



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** ప్రపంచవ్యాప్తంగా తమపై సాగుతున్న దోపిడీ అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు దిక్సూచి కామ్రేడ్ మావో అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.మావో 49వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ చైనా దేశ ప్రజలను పట్టిపీడిస్తున్న సామ్రాజ్యవాదం భూస్వాములు ప్రైవేట్ యుద్ధ ప్రభువు లకు వ్యతిరేకంగా ప్రజలను కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నడిపించిన మహా నాయకుడు మావో అని అన్నారు. చైనా నిర్దిష్ట పరిస్థితులను చైనా కు నిర్దిష్టంగా అనువయించి విప్లవాన్ని విజయవంతం చేశారని అన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు విప్లవ కారులు తమ నిర్దిష్ట పరిస్థితుల కనుగుణంగా మార్క్సిజాన్ని, లేని నిజాన్ని,మావో ఆలోచన విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. గుత్త పెట్టుబడిదారీ విధానం భారతదేశ ప్రజానీకాన్ని అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారని దీనిపై సమరశీల ఐక్య పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలు దేశ ప్రజల సర్వసంపదలను దోచుకుంటూ వారిని పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగాన్ని అది ఇచ్చిన హక్కులను కాలరాస్తూ హిందూ ఫాసిస్టు రాజ్య స్థాపన కోసం జరుగుతున్న కుట్రలను, ప్రజలు ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. భారతదేశంలో ప్రజలను పట్టిపీడిస్తున్న దోపిడి పేదరికం, నిరుద్యోగం ఆకలి చావులు, వలసలు పోవాలంటే నూతన ప్రజాస్వానికి విప్లమే ఏకైక పరిష్కారమని ఆయన అన్నారు. ఈ సభలో లిసిపిఐ (ఎంల్ )మాస్ లైన్ జిల్లా ఉమ్మగాని సత్యం, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు బూర్గుల మోష, తపెట్ల వెంకన్న, పి వై ఎల్ జిల్లా నాయకులు ప్రవీణ్, రామచందర్, ఐలయ్య హాలు పుల్ సింగ్, సిరి రవి,కుమార్, పాల్గొన్నారు.

# సింగరాపు సుశీల మందరం మొక్కలో జీవించి వుంటుంది

హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు.. దైద వెంకన్న...

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మొగిలి చర్ల గ్రామంలో సింగరాపు సుశీల పెద్ద కర్మ రోజు సందర్భంగా వారి జ్ఞాపకార్ధంగా వారి కూతురు డాక్టర్ శోభారాణి అల్లుడు డాక్టర్. మాజీ వరంగల్ జడ్పీ చైర్మన్ సుదీర్ కుమార్.మనుమడు. మనుమారలుసుజాన్ కుమార్. డాక్టర్ సూకీర్తి. కోడలు కవితలకు మందరం మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్కలు పంపిణీ చేస్తూ.మొక్కలు నటుతున్నామని తెలిపారు. అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు అన్నారు.ఇలాంటి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంధ పాల్గొని మొక్కలు నాటలని తెలియజేస్తు రాబోయే భావి తరాలకు మన వంతు కర్తవ్యం గా చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బట్టు దుర్గారావు.మోరే శ్రీనువాస్.బందువులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు

● జిల్లా శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి... బి విజయ సారధి పిలుపు..




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ జిల్లా కార్యవర్గ, మండల కార్యదర్శిల సమావేశం వారిపెల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జిల్లా నలుమూలల జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న వారసుల సన్మానించుకుని మరియు స్తూపాల వద్ద ఘనంగా నివాళులర్పించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి బిజెపికి సంబంధం లేదన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో నిజంగా పోరాడింది కమ్యూనిస్టులే అన్నారు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అసువులు బాసిన సాయుధ పోరాట వీరుల స్తూపాల వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబాలను ఘనంగా సత్కరించి జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలన్నారు సెప్టెంబర్ 11న పెరుమాండ్ల సంకీసలు ప్రారంభమై సెప్టెంబర్ 17న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాయుధ పోరాట స్ఫూర్తి చేసినాం దగ్గర ముగుస్తున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధిరెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్,వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న ,మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి , నెల్లూరి నాగేశ్వరరావు, తండ సందీప్, చొప్పరి శేఖర్, బైసా స్వామి, బందు మహేందర్, సారిక శ్రీను, జంపాల వెంకన్న ,మారగాని బాలకృష్ణ, తురక రమేష్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుకు రెండేండ్లు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** పాలనకు, పాలకులకు అర్థాన్ని మార్చి, ప్రజల అభివృద్దే ఉచ్ఛ్వాస, నిశ్వాసాలుగా రాజకీయ ప్రస్థానం సాగించిన నాయకుడి అక్రమ అరెస్టుకు రెండేండ్లు.రాజకీయ కక్ష సాధింపులతో దేశం గర్వించే రాజనీతిజ్ఞుడు అరెస్టు అది.దేశాన్ని నివ్వెరపరిచిన ప్రభుత్వ టెర్రరిజం పతాకస్థాయికి చేర్చిన అరెస్టు అది.దేశం లో కోట్లమంది ప్రజల గుండెలను బరువెక్కించిన అరెస్టు అది.ప్రపంచంలో ఎన్నడూ లేనివిధంగా ఒక రాజకీయ నాయకుడి కోసం 70 దేశాల్లో ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేసిన అరెస్టు అది.నిద్రాణమై, భయకంపితులై ఉన్న ప్రజల్లో తిరుగుబాటు తీసుకువచ్చిన అరెస్టు అది.అరాచకాన్ని ప్రశ్నించేందుకు కుల, మత, ప్రాంత, వర్గ భేదం లేకుండా తెలుగు జాతి గళమెత్తిన అరెస్టు అది.ప్రజాస్వామ్యం కోసం రాజకీయ ప్రయోజనాలు వదులుకునే నేతను అప్రజాస్వామ్యకంగా చేసిన అరెస్టు అది.విధ్వంస ప్రభుత్వ పతనానికి నిశ్శబ్ద విప్లవంతో నాంది పలికిన అరెస్టు అది.చరిత్ర క్షమించని తప్పు చేసిన వారిని భూస్థాపితం చేసేందుకు అడుగు పడిన అరెస్టు అది.ప్రేమ్ చంద్ వ్యాస్ టీటీడీపీ పార్లమెంట్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి మహబూబాబాద్.

# పెండింగ్ బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్‌లది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

● తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్




**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 9:** తెలంగాణ పంచాయతీరాజ్ మంత్రి పదవికి గౌరవం దక్కేలాగా గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయండి హైదరాబాద్ గన్ పార్క్ లో సర్పంచుల అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని నల్ల బ్యాడ్జీలతో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని తాజా మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని,గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీ బిల్లులు తక్షణమే చెల్లించాలని,తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్న గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం మాహత్మ గాంధీ కన్న కలలకు,గ్రామ స్వరాజ్యానికి తూట్లు పోడిసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉన్నది అన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామలలో అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు రాకపోవడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని,ఇది ముమ్మాటికీ ప్రభుత్వం హత్యలుగా భావించాలి అన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందక పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు అదేవిధంగా పంచాయతీ సెక్రెటరీకి మా బిల్లులు చెల్లించాలి అని కూడా మొరపెట్టుకుంటున్నా గాని ప్రభుత్వం పట్టించుకోకుండా బిల్లులు చెల్లించాలని అడుగుతే అరెస్టులతో భయపెట్టించడం సరైనది కాదని ఖండించారు ఇదే నా ప్రజా ప్రభుత్వం ఇదే నా ప్రజా పాలన అంటే అధికారంలోకి రాక ముందుకు ఒక మాట అధికారంలోకి వచ్చినంక మరొక మాట మాట్లాడడం ఈ పాలకుల మాటలు సరైన చర్య కాదన్నారు.ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖకు నిధులు ఇచ్చి పంచాయతీరాజ్ శాఖకు గౌరవం దక్కించాలని ఈ ముఖ్యమంత్రి ని కోరారు.ఇప్పటికే గ్రామాలలో అపరిశుభ్రత పేరుకుపోయి అంటువ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నాయి కనుక వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కేశ బోయిన మల్లయ్య అంజయ్య గౌడ్ సాగర్ తదితరులు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 9:** 09.09.2025 రోజు తెల్లవారుజామున శోబనద్రిపురం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరిలిస్తున్నరని నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం మేరకు రామన్నపేట పోలీసువారు గస్తీ నిర్వహించగా నిదన్ పల్లి గ్రామా శివారులో ఉన్న X రోడ్డు దగ్గర నుండి ఒక ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ రావడం తో అట్టి ట్రాక్టర్ ను పట్టుబడి చేసి అనుమతుల గురించి అడుగగా అతని దగ్గర ఎటువంటి అనుమతులు లేవని చెప్పగా అతని వివరాలు తెలుసుకొనగా అతను శోబనద్రిపురం గ్రామానికి చెందినా గంగాదరి ఆంజనేయులు అని తెలిసినది తరువాత పోలిసు స్టేషన్ కు అట్టి ట్రాక్టర్ తీసుకోని వచ్చి చట్ట ప్రకారం చర్యల గురించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనది. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది


# మాజీ సర్పంచ్ సుష్మ రాజ్ గోపాల్ గౌడ్ కుటుంబానికి పరమార్శ

- గోపా డివిజన్ అధ్యక్షులు...
చిలువేరు సమ్మయ్య గౌడ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** నెల్లికుదురు మండలం, బొడ్లాడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండ సుష్మ రాజగోపాల్ గౌడ్ తండ్రి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి జలగం వెంకన్న అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంకన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి సుష్మ రాజగోపాల్ గౌడ్ కి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు సిపిఎం రాష్ట్ర నాయకులు భిక్షమయ్య గౌడ్ దంపతులు,కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..ఈ పరామర్శలో వీరితోపాటు మాజీ సర్పంచ్ నరేందర్ ఉన్నారు.

# అంగరంగ వైభవంగా మారమ్మవాడ గణపతి శోభాయాత్ర




**తొలి అక్షరం/వలిగొండ,సెప్టెంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మారెమ్మవాడలో మరెమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేశుని శోభాయాత్ర అంగరంగ వైభోగంగా కన్నుల పండుగగా, రంగు రంగుల లైట్ల మధ్య ,డప్పు చప్పుడులు, వాయిద్యాలు, డీజేలు, కళాకారుల బృందాల నృత్యాలు మధ్య శోభాయాత్ర ఘనంగా జరుగింది.ఈ శోభాయాత్రలో భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించడం జరిగింది.గణేశుని శోభాయాత్రను వీక్షించేందుకు వచ్చిన జనాలు మంత్రముగ్ధులై వీక్షించారు. మైసొల్ల శేఖర్, మైసొల శరత్, మచ్చగిరి,మెంబర్ యాదగిరి, పాల్గొన్నారు.




## లంబాడీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదు: వాంకుడోత్ రాజా నాయక్

**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 9:** దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ముందుగా లంబాడీల ఎస్టీలుగా గుర్తించబడ్డారని టీజీ ట్రాన్స్కో వరంగల్ జోనల్ ప్రెసిడెంట్. ADE వాంకుడోత్ రాజా నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద నిర్వహించిన లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. కేవలం రాజకీయం దురుద్దేశం తోనే మాజీ ఎంపీ సోయం బాబూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కేసు వేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ఇప్పటికీ తండాలలో లంబాడీల బ్రతుకు మారకపోగా.. 90 శాతం ఇంకా అభివృద్ధిలో వెనుకబడిపో యారని అలాంటి వారికి రిజర్వేషన్ ఫలాలు అందకుండా ఎస్టీ జాబితా నుండి తీసివేయాలి అనడం దిక్కుమాలిన చర్య అని అన్నారు. వెంటనే యావత్ లంబాడి సమాజానికి మాజీ ఎంపీ సోయం బాబూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన చేపడుతామని, లంబాడీల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వాంకుడోత్ రాజా నాయక్ హెచ్చరించారు. లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 9:** రామన్నపేట తాసిల్దార్ కార్యాలయం నందు ఘనంగా కాళోజి జయంతి వేడుకలనురామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లాల్ బహుదూర్ ఆర్ఐ రాజేష్ సీనియర్ అసిస్టెంట్ గాలన్నతదితరులు పాల్గొన్నారురామన్నపేట ఎంపీడీవో ఆఫీసు నందు కాళోజి జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాములు ఎంపీఓ ఏపీఓ వెంకన్న సీనియర్ అసిస్టెంట్ కమలాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుజనంపల్లి ప్రభుత్వ హైస్కూల్ నందు కాళోజి జయంతి వేడుకలు ఘనంగా జరిగినవిఈ కార్యక్రమంలో హెచ్ఎం కే విజయ మాధవి ఉపాధ్యాయులు మట్టారెడ్డి నరసింహ బాసర యాదగిరి భాస్కరాచారి శంకర్ జాన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు



# రైతులను రెచ్చగొట్టి ఉనికి చాటుకోవడం కోసమే పెద్ది ఆరాటం

**- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్**

**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాత్రి నెక్కొండ కు 30 టన్నుల యూరియా వస్తే అధికారులు ఉదయం పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉండగా, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులను రైతు వేదిక వద్ద కు పంపి, రైతులను రెచ్చగొట్టమని చెప్పినందునే,వారు రాత్రి యూరియా కొరకు రైతులను రెచ్చగొట్టి నాన హంగామా చేసి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, దీనంతటికీ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఉనికి ని కాపాడుకోవడానికి అని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఆరోపించారు. నెక్కొండ మార్కెట్లో లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో



యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒక రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, సినిమా టాకీస్ లో క్యూ లైన్ లో నిలబడి చనిపోతే సినిమా వాళ్లు బాధ్యులు అవుతారా? అని రైతులను హేళన చేసి మాట్లాడిన బి ఆర్ఎస్ మంత్రి అట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోయిన రైతులు మాత్రం మర్చిపోలేదన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో తన ఉనికిని కోల్పోతున్నమని గ్రహించి చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. రైతుల గురించి మాట్లాడడం తన ఉనికిని కాపాడుకోవడానికి అని రైతులు అందరికీ తెలిసిన విషయమే అన్నారు. యూరియా కొరత దేశమంతటా బిజెపి మరియు ఇతర రాష్ట్రాల్లో కూడా కొరత ఉన్న విషయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి తెలవకపోవడం సిగ్గుచేటు అన్నారు.యూరియా కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాలకు అందించాలన్నారు అది కూడా తెలియకపోవడం విచారకరమన్నారు. గత పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని, మీరు ఈరోజు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే జీర్ని%శీ%చుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణం చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని ఏ విధంగా బధనం చేయాలని,ఉద్దేశంతో యూరియా పై తప్పుడు ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలు చెయ్యడం సిగ్గుచేటు అన్నారు. పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ది అని అన్నారు మీరు ఇలానే మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలే ఉరికిస్తారని తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు కొత్తపెల్లి రత్నం,రావుల మైపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఒగ్రె సూరయ్య,చాగంటి నారాయణ మా శెట్టి యాదగిరి, బోప్పిడి కిషన్ రెడ్డి అంబటి వీరారెడ్డి,చాగంటి తిరుమల్,బండారి శివకుమార్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

**భువనగిరి -చిట్యాల ప్రధాన రహదారిలో ఉన్న గుంతలను తక్షణమే పూడ్చాలి**

**వెంటనే నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలి**

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

**సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన**

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 9:** చిట్యాల–భువనగిరి ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవడంలేదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో తుమ్మలగూడెం సమీపంలో భువనగిరి ప్రధాన రోడ్డును పరిశీలన చేసి గుంతల మయంగా మారిన రోడ్డు వద్ద



మండల నాయకత్వంతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వేలాది అంతర్రాష్ట్ర వాహనాలు నడిచే ఈ ప్రధాన రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో రోడ్డు మొత్తం అత్యంత ప్రమాదకరంగా మారి గుంతల మయం అయ్యి నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతున్నవని అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రోడ్డు దుస్థితి మారడం లేదని పెద్ద పెద్ద అగాధాలుగా కనిపిస్తున్న ఈ రోడ్డు గుంతలను చూసి కనీసం ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలికమైన మరమ్మత్తులు కూడా చేయడం లేకపోవడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని అన్నారు. రాత్రివేళ ద్విచక్ర వాహనాలు రావాలంటే భయాందోళన గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు రోడ్లుగా మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వ హామీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాలుగు రోడ్లుగా మార్చి తక్షణం ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, ఎండీ రషీద్,గొరిగే సోములు, పులి బిక్షం, గన్నెబోయిన శ్రీనివాస్, శానాగొండ వెంకటేశ్వర్లు, జనపాల లక్ష్మణ్,గుండాల ప్రసాద్,పావిరాల మత్స్యగిరి, అప్పం సురేందర్, కంటేశ్వర్ రమేష్, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం, గట్టు జ్యోతిబసు, గట్టు నర్సయ్య,జనపాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి

**రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధులు అరికట్టాలి**

**ప్రభుత్వ వైద్య రంగాన్ని కాపాడాలి ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి**

**మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలపై ఉక్కు పాదం మోపాలి**

**ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:** ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం కామ్రేడ్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ అధ్యక్షతన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆలేరు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా,





టైఫాయిడ్ తదితర వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడి పిట్టల్లా రాలిపోతున్నా, ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాలకవర్గాలు లేక పారిశుధ్యం పడకేసి మురికి నీరు రోడ్లపై ప్రవహించి విపరీతమైన దోమల వ్యాప్తి వలన అనేక రోగాలు విజృంభిస్తున్నాయన్నారు. ప్రజలను ఆదుకోవాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేయడమే తప్ప అభివృద్ధికి కనీసం ఎక్కడా నిధులు కేటాయించే పరిస్థితి లేదన్నారు. ఒకపక్క నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తున్నా ఉద్యోగాలు భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత అనేక తప్పుడు పద్ధతుల్లో కలుషితమైన వ్యవస్థను ఏర్పాటులో బాగం అవుతున్నారన్నారు. మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా వ్యవస్థను నాశనం చేస్తున్నాయన్నారు. వీటి పట్ల ప్రగతిశీల యువజన సంఘం అప్రమత్తంగా ఉండి యువజన పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో మతం ముసుగులో ప్రజల పైన నిర్బంధం కొనసాగిస్తూ, ప్రగతిశీల శక్తుల పైన ఉక్కు పాదం మోపుతుందన్నారు. వీటి పైన ప్రభుత్వ హస్పటల్ సమస్యలపై, డ్రగ్స్ గంజాయిపై జిల్లా వ్యాప్తంగా యువత ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ , జిల్లా నాయకులు ఎలగందుల సిద్ధులు, వద్లకొండ నాగరాజు, చెకిలం కుమారస్వామి, ఆకుల కృష్ణ, చెకిలం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# నిక్షయ్ మిత్ర సర్టిఫికెట్స్ పంపిణీ

**ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు చేతుల మీదుగా**

**"నిక్షయ్ మిత్ర" సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** క్షయ వ్యాధిగ్రస్తులకు "న్యూట్రిషన్ కిట్స్" అందించిన, కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు "కాళోజీ జయంతి" సందర్భంగా "నిక్షయ మిత్ర" పత్రాలను శాసనమండలి సభ్యులు తక్కెళపల్లి రవీందర్ రావు అందించారు.ఎన్టీఆర్ స్టేడియంలో కాలోజి నారాయణ జయంతి కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసన మండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ,క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన కాళోజి వాకర్స్ సభ్యులను అభినందించారు. సమాజంలో సమస్యలు గుర్తించి సమాజ సేవ చేస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్ప కుండ మందులు వాడటం, సరైన అవగాహనా కలిగి ఉంటే క్షయ వ్యాధిని నిర్మూలించ వచ్చని తెలిపారు. వీటితోపాటు న్యూట్రిషన్ ఆహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యానికి మంచి జరుగుతుంది సూచించారు. ఈ కార్యక్రమం లో క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణు, "కాళోజి వాకర్స్ సభ్యులు": డోలి సత్యనారాయణ, పట్టాభి లక్ష్మయ్య, సోమా విష్ణువర్ధన్, మైస నాగయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తోట శ్రీను, వంగ అశోక్, అక్బర్ పాషా, పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ అనుమతిని వెంటనే రద్దు చేయాలి: తాళ్లపల్లి రవీందర్ (జె.కె)





**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 9:** హనుమకొండ చర్చి జంక్షన్లో బార్ షాప్ అనుమతి రద్దు చేసే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్ (జె.కె), జై భీమ్ జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి విజయ్ లు అన్నారు. వడ్డేపల్లి చర్చి సర్కిల్లో బార్ అండ్ రెస్టారెంట్ అనుమతి ఈ వెంటనే రద్దు చేయాలని వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ, జై భీమ్ ల తో పాటు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చర్చి జంక్షన్ లో ధర్నా, రాస్తారోకో, నిరసన ప్రదర్శన చేశారు. దీంతో కాజీపేట నుంచి యూనివర్సిటీ వైపు, అంబేద్కర్ సర్కిల్ నుంచి వడ్డేపల్లి వైపు, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి వడ్డేపల్లి జంక్షన్ వరకు, కేయూ నుంచి వడ్డేపల్లి సర్కిల్ వరకు సుమారు కిలోమీటర్ పొడవున ఆర్టీసీ బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంట వరకు నిర్వహించిన ధర్నాతో పలువురు వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. కాజీపేట ట్రాఫిక్ పోలీసులు, సుబేదారి పోలీసులు ధర్నా ప్రాంతానికి వచ్చి ఆందోళన కారణాలతో మాట్లాడినప్పటికీ వారు ససే మీరా అన్నారు. జిల్లా ఉన్నత అధికారులు వచ్చి బార్ షాపు అనుమతిని రద్దు చేస్తామని హామీ ఇస్తే తప్ప తాము ఆందోళన విరమింపజేసేది లేదని భీష్మించుకొని రోడ్డు పైన బైఠాయించారు. సుబేదారి సిఐ రంజిత్ కుమార్ ఆందోళన కారులతో ఫోన్లో మాట్లాడారు బార్ అండ్ రెస్టారెంట్ అనుమతిని రద్దు విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమింపజేశారు. అనంతరం బార్ షాపు ఏర్పాటు చేసే భవనం ముందు సైతం కొద్దిసేపు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రవీందర్, తాళ్లపల్లి విజయ్ లు మాట్లాడుతూ చర్చి జంక్షన్ ప్రాంతంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు పింగిలి బాలికల, మహిళా జూనియర్, పిజి కళాశాలలు ఉన్నాయని బారిషాపు వడ్డేపల్లి జంక్షన్ లో ఏర్పాటు చేసి శాంతి భద్రతల కు విఘాతం కలుగుతుందని అన్నారు. ఈ ధర్నాలో వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు తాళ్లపల్లి పీటర్, నల్ల రమేష్, తాళ్లపల్లి ప్రసన్న, ఇ. రాజు, సుదర్శన్, బోస్, పాల్, టి. ప్రభాకర్, తాళ్లపల్లి జైపాల్, జోసెఫ్, బెనహర్, జైపాల్ జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు



### అధిక ధరలకు యూరియా విక్రయించిన ఎరువుల దుకాణం సీజ్

### రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, వదంతులను నమ్మవద్దు

### వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** మంగళ వారం కొత్తగూడ మండల రైతువేదికలో వారు విలేకరులతో మాట్లాడారు, జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పగడ్బందీ ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలను కొనసాగించడం కోసం జిల్లా యంత్రాంగం యావత్తు యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహించడం జరుగుతుందని,



కొత్తగూడ మండలంలో ఇప్పటివరకు (1750) మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని, రేపు (50) మెట్రిక్ టన్నులు, ఎల్లుండి (40) మెట్రిక్ టన్నులు రావడం జరుగుతుంది అని రానున్న రోజుల్లో వచ్చే యూరియాను రైతులకు వేగంగా పారదర్శకంగా సరఫరా చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, రైతుల సౌకర్యార్థం కొత్తగూడ మండల కేంద్రంలో సబ్ సెంటర్ ను కూడా ఓపెన్ చేయడం జరిగిందన్నారు, నేటి ఉదయం కొత్తగూడ మండల కేంద్రంలో రెండు క్లస్టర్లు బత్తులపల్లి, కొత్తగూడ, పోగులపల్లి, సాదిరెడ్డిపల్లి, ఏదులపల్లి క్లస్టర్ రైతు వేదిక లలో యూరియా పంపిణీ చేయడం కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, అందుకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వడం జరిగింది అన్నారు,అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈరోజు బయ్యారం మండల కేంద్రం లో సన ఎరువుల దుకాణం ను లైసెన్స్ క్యాన్సిల్ చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనవసర వదంతులు నమ్మవద్దని ఆయన అన్నారు, జిల్లాలో ఇప్పటివరకు 25, వేల 406, మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగింది అన్నారు,ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, స్థానిక తహసిల్దార్ కె.రాజు ఎంపీడీవో ఏ. రోజా రాణి, ఏవో ఉదయ్, ఎస్ఐ రాజ్ కుమార్, ఏఈఓ రాజ్, ఆర్ఐ, ఎన్.పరమేష్, తదితరులు ఉన్నారు.

---

# వీర తెలంగాణ రైతంగా సాయుదా పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం

### • సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** మహబూబాబాద్ పట్టణ లోని మల్లు స్వరాజ్యం నగర్ లో శాఖ కార్యదర్శి ముత్యం అధ్యక్షతన జరిగిన సమావేశం లో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ తెలంగాణ సాయుదా పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి వైఖరిని తిప్పికొట్టాలని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుదా పోరాటం నేటితరానికి ఆదర్శమని అన్నారు కానీ పోరాటానికి సంభంధం లేని బిజెపి కులాల మధ్య మతాల మధ్య ఘర్షణాలకు ప్రోత్సహిస్తూ దేశంలో మతకాలహాలకు ఆజ్యం పొసే విదంగా మాట్లాపుతున్నారని అన్నారు.1941నుండి 1951 వరకు సాగిన నైజం నవాబ్ నిరంకుసత్వనికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో విరోచత



పోరాటం జరిగిందని అన్నారు.ప్రజలపై దోపిడీ పిదనాలకు వ్యతిరేకంగా జరిగిన ఆ పోరాటం చరిత్రత్మకమైన పోరాటామని అన్నారు.దొడ్డి కొమరయ్య అమరాత్వంతో ప్రజలు సాయూదా పోరాటాన్ని ఉదృతం చేసారని 10లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకొన్నారు.విరోచత పోరాటంలో గడీల పాలనకు స్వస్తి చెప్పి దొరలను భూస్వాములను పెత్తం దారులను నైజం పాలనలోని రజాకార్లను పటేల్.పట్వరిల వ్యవస్థలో బాంచన్ ని కాలుమోక్తా అన్న చేతులతో బందుకు పట్టి తరిమి తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టుల దని అన్నారు.తెలంగాణ సాయుదా రైతంగా పోరాటంలో 4500మంది ప్రాణ త్యాగంచేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుదా పోరాట చరిత్రలో చరిత్రలో ఎక్కడ బిజెపి, ఆర్ఎస్ఎస్ లేదని ఉంటే ఒక్క పేరు అయినా చెప్పాలని డిమాండ్ చేసారు.అమరుల పోరాట స్పూర్తితో ఉద్యమించాలని పట్టణంలో గుడిసె వేసుకున్న నీరు పేదలకు ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అమలు అయ్యే అంతవరకు ప్రజలపై దోపిడీ ఉన్నంతవరకు పోరాటాలు చేస్తామని హోవచ్చరించారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి లు రేష్మ. మేకల వీరేష్.సురేష్.ఎద్దు మేఘన పార్టీ సభ్యులు గుడిసె వాసులు పాల్గున్నారు..

---

# పునరావాస కార్యక్రమాలతో కొత్త జీవితం

### - 7వ అఖిల భారత జైళ్ల విధి నిర్వహణ సమావేశం ప్రారంభం

### - తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్9:** 7వ అఖిల భారత జైళ్ల విధి నిర్వహణ సమావేశం 2025 మంగళవారం హైదరాబాద్‌లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో అట్టహాసంగా ప్రారంభమైంది.తెలంగాణ జైళ్లు, శిక్షణా సేవల విభాగం, కేంద్ర హోంశాఖకు చెందిన బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. **తెలంగాణ గవర్నర్ జైళ్ల సంస్కరణలను ప్రశంసించారు:** ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జైలు ఉత్పత్తుల స్టాళ్లను, టెక్నాలజీ ఎక్స్‌పోను, అలాగే విధి నిర్వహణ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం జైళ్లలో ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచి ప్రవర్తన కనబరిచిన 231 మంది ఖైదీలను ముందుగానే విడుదల చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు.ఇందులో జీవిత ఖైదీలు, ఇతర ఖైదీలు ఉన్నారని, ఇది కేవలం శిక్ష తగ్గింపు మాత్రమే కాకుండా, వారికి కొత్త జీవితాన్ని అందించే ఒక ఆశాకిరణం అని గవర్నర్ వివరించారు. **పునరావాస కార్యక్రమాలతో కొత్త జీవితం:** విడుదలైన ఖైదీలకు ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలను గవర్నర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇంధన కేంద్రాల్లో ఉద్యోగాలు, మహిళలకు కుట్టుమిషన్లు అందించడం వంటి కార్యక్రమాలు వారిని తిరిగి సమాజంలో స్థిరపడేందుకు ఎంతగానో తోడ్పడ్డాయని తెలిపారు. శిక్షను క్షమించడంతో పాటు పునరావాసం కల్పించడం అనేది నిజమైన సంస్కరణకు నిదర్శనమని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. **పోటీలు, ప్రదర్శనలతో వైవిధ్యమైన కార్యక్రమం:** ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1222 మందికి పైగా అధికారులు, సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. మొత్తం 36 విభాగాల్లో వృత్తిపరమైన, క్రీడలు, సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయి. టెక్నాలజీ ఎక్స్‌పోలో ఆధునిక జైలు సాంకేతిక పరిజ్ఞానాలు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. అంతేకాకుండా, ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు కె. రామకృష్ణ రావు (తెలంగాణ ముఖ్య





కార్యదర్శి), రవి గుప్తా (స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హోం), డాక్టర్ జితేందర్ (తెలంగాణ డీజీపీ), డాక్టర్ సౌమ్య మిశ్రా (తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్)లు పాల్గొన్నారు. ఈ సమావేశం సెప్టెంబర్ 11 వరకు కొనసాగనుంది. జైళ్ల శాఖ సిబ్బంది మధ్య క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావం పెంచేందుకు ఈ కార్యక్రమం ఒక వేదిక అవుతుందని డాక్టర్ సౌమ్య మిశ్రా పేర్కొన్నారు.

---

# పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం వర్టూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.పల్లె నిద్ర కార్యక్రమానికి వట్టూరు గ్రామానికి విచ్చేసిన బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. మంగళహారతులు ఇచ్చి,డప్పు చప్పుల్లు, డోలు వాయిద్యాలు, కోలాటాలు మధ్య స్వాగతం పలికారు.పల్లె నిద్రలో భాగంగా గతంలో కేసీఆర్ పల్లె నిద్ర పేరుతో ఆడెపు యాదమ్మ - యాదయ్య, సుదర్శన్ కుటుంబాన్ని మరిచిపోయి వదిలేసిన ఆ దళిత కుటుంబానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భరోసాగా నిలిచి ఆ కుటుంబ ఇల్లును సందర్శించి ఇందిరమ్మ ఇల్లు ధ్రువపత్రం ఇచ్చారు. దళితవాడలో పల్లెనిద్రలో భాగంగా ఆ కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, అక్కడే బస చేసి ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల ధ్రువపత్రాలు పంపిణీ చేసి ముగ్గు పోసి భూమి పూజ చేయనున్నారు.

# శ్రీ హిందూ కాలేజీలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 9:**రామన్నపేట మండలం శ్రీ హిందూ డిగ్రీ కళాశాల నందుకాళోజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి నిజాం పాలనకు వ్యతిరేకంగా నా గొడవ కవితలు ప్రజల్లోకి వ్యాపింపజేసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రజల్లో నింపినారుఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ బొడ్డు వెంకటేశం అధ్యాపకులు పాల్గొన్నారు


# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు- ఎకరానికి లక్షన్నర ఆదాయం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** మంగళవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మహబూబాబాద్, నెల్లికుదురు మండలాల్లో పంటలను పరిశీలించి జిల్లా లో రైతు లు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. జిల్లా లో అన్ని మండలాల్లో ఆయిల్ పామ్ సాగు, పండ్ల తోటలు, కూరగాయలు, మల్బరీ, పూలు, మునగ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తున్నారు. రైతుల కు పలు సూచనలు చేసి, ఆయిల్ పామ్,కూరగాయలు, పండ్లు, పూలు, మునగ , మల్బరీ వంటి పంటలు సాగు చేయాలని, ప్రభుత్వ ప్రోత్సాహక రాయితీలు పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ క్షేత్ర సందర్శన లో రైతు లు రమేష్, డి.బాలు,నరేష్, యాకన్న , భిక్షం, పద్మ మరియు ఫీల్డ్ అధికారులు. కిషోర్ నర్మద. రాజుకుమార్ పాల్గొన్నారు.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

## కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఎఐ సాయంతోల అశ్లీల కంటెంట్

## హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్

బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆఞ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.



# హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

## హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షఫ ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.

--------------




# క్రిష్-4కు రెడీ : హృతిక్



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప-÷-టటొ-చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

# లిటిల్ హార్ట్స్ హీరో కొత్త ఛాలెంజ్

ఈ రోజుల్లో ఏదైనా సినిమా హిట్ అవ్వాలంటే దానికి కథ ముఖ్యం. కథ, అందులోని కంటెంట్ ఆడియన్స్ ను రీచ్ అయినప్పుడే సినిమాలు ఆడుతున్నాయి. లేదంటే ఎంత పెద్ద స్టార్ సినిమాలైనా సరే ఫ్లాపులు, డిజాస్టర్లుగా మిగులుతున్నాయి. కథ ఉంటే పోటీలో పెద్ద సినిమాలున్నా సరే వాటికి ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. రీసెంట్ గా అలాంటి ఓ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. ఘాటీ, మదరాసిలను దాటి సక్సెస్ అదే లిటిల్ హార్ట్స్. సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకొచ్చిన లిటిల్ హార్ట్స్ సినిమాకు మొదటి నుంచి మంచి రెస్పాన్సే వస్తోంది. అదే రోజున లిటిల్ హార్ట్స్ తో పాటూ అనుష్క ఘాటీ, శివ కార్తికేయన్ మదరాసి సినిమాలు రిలీజైనా కేవలం ఈ ఒక్క సినిమాకే ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాను కేవలం ఆడియన్స్ మాత్రమే కాకుండా సెలబ్రిటీలు కూడా చూసి చిత్ర యూనిట్ ను అభినందిస్తున్నారు. లిటిల్ హార్ట్స్ పై నాని ప్రశంసలు అందులో భాగంగానే టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని కూడా లిటిల్ హార్ట్స్ సినిమాపై ప్రశంసలు కురిపించారు. లిటిల్ హార్ట్స్.. ఎంతో హాయిగా, సరదాగా ఉండే మూవీ.. చాలా కాలం తర్వాత హార్ట్‌ఫుల్ గా నవ్వుకున్నా. అఖిల్, మధు,కాత్యాయని (స్పెల్లింగ్ గురించి నాకు సరిగ్గా తెలీదు), మీరంతా నా రోజును వండర్‌ఫుల్ గా మార్చారు. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానని చెప్పను కానీ ప్రస్తుతానికైతే థాంక్యూ అంటూ పోస్ట్ చేశారు నాని. నా వర్క్ గురించి తెలిశాకే కలుద్దామనుకున్నా లిటిల్ హార్ట్స్ గురించి నాని రివ్యూ చూసి ఎగ్జైట్ అయిపోయారు మౌళి. దానిక్కారణం నాని అంటే మౌళికి చాలా ఇష్టం. ఈ విషయాన్ని అతను రీసెంట్ గా ఓ ఈవెంట్ లో కూడా చెప్పారు. తను నటించిన సినిమా బావుందని ఏకంగా ఫేవరెట్ హీరోనే చెప్పేసరికి మౌళి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాని పోస్ట్ కు మౌళి రిప్లై ఇస్తూ, చాలా థాంక్స్ నాని అన్నా, నీకు తెలియకపోవచ్చు కానీ పిల్ల జమీందార్ నుంచి నేను మీకు చాలా పెద్ద ఫ్యాన్‌ను. ఈ సినిమా కంటే ముందే మిమ్మల్ని కలుద్దామనుకున్నా కానీ నేనొక ఫ్యాన్ లా కాకుండా నా వర్క్ మీకు తెలిశాకే కలుద్దామని ఫిక్స్ అయి, దాని కోసం కష్టపడ్డా, ఈ రోజు కొట్టా. మౌళి ఎప్పటికీ నాని డై హార్డ్ ఫ్యానే. ఇవాళ కొత్త ఛాలెంజ్ పెట్టుకున్నా. ఏదొక రోజు నీ గోడలో ఇటుక అవుతా పక్కా అంటూ రాసుకురాగా, ప్రస్తుతం మౌళి చేసిన ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుంది. మౌళి కోరిక తీరేనా? అయితే మౌళి నీ గోడలో ఇటుక అవుతా అనే మాట వాడటానికి ఓ రీజనుంది. నాని గతంలో తన ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఒకదానిలో తాను ఓ స్ట్రాంగ్ గోడను నిర్మిస్తున్నానని, అందులో ప్రతీ ఇటుకా ఓ పెద్ద డైరెక్టర్ అని పేర్కొన్నారు. కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ నాని ఓ బ్యానర్ ను నిర్మించి అందులో సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు కొత్త డైరెక్టర్లను నాని ఇండస్ట్రీకి పరిచయం చేయగా, ఇప్పుడు మౌళి కూడా నాని గోడలో ఓ ఇటుకగా మారాలనుకుంటున్నారు. మౌళి కేవలం యాక్టర్ మాత్రమే కాదు, రైటర్, డైరెక్టర్ కూడా అనే సంగతి అందరికీ తెలుసు. లిటిల్ హార్ట్స్ ప్రమోషన్స్ లో మౌళి తానొక కామెడీ జానర్ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నానని కూడా చెప్పడంతో మౌళి కోరిక తీరుతుందా? నాని బ్యానర్ లో మౌళి డైరెక్టర్ గా సినిమా చేస్తారా అనేది ఇప్పుడు అందరికీ ఆశ్చర్యకరంగా మారింది.



# యాక్సిడెంట్ వార్తలు అబద్ధం



అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.